తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
11 ఫిబ్రవరి 2025
సంపుటి : 233
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కుంభమేళాకు హాజరైన
# రాష్ట్రపతి ముర్ము

- ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది

**ప్రయాగరాజ్,తరంగాలు**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం -మిగతా 2 లో



# పరీక్షలే సర్వస్వం కాదు..

- మనం రోబోలం కూడా కాదు
- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**
తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది.
-మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇళ్లకు
# ఉచిత ఇసుక

### తక్కువ ధరకే ఇసుక దక్కేలా చర్యలు



- పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలి
- ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలి
- ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,తరంగాలు**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. -మిగతా 2 లో



# ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్ల దాఖలు
- నేడు నామినేషన్ల పరిశీలన

**కరీంనగర్,**
కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు. అయితే ఈ నామినేషన్లు ఉప సంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల -మిగతా 2 లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన
# బీఆర్ఎస్, బీజేపీ

- ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు
- టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్,**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా
-మిగతా 2 లో





# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

- సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్
- మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,తరంగాలు**
భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం -మిగతా 2 లో



# పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

- నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి
- అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

**హైదరాబాద్,**
రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్,
-మిగతా 2 లో



# కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

- కాశీలో పెరిగిన వాహనాల రద్దీ
- పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు

**వారణాసి తరంగాలు**
మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు పోటెత్తుతున్నారు. రోజులు గడుస్తున్నా రద్దీ మాత్రం తగ్గడం లేదు. రోజుకు సగటున 1.44 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ముగించుకున్న భక్తులు.. కాశీ, అయోధ్యలకు వెళ్తున్నట్లు తెలిపారు. భక్తుల తాకిడి విపరీతంగా పెరుగుతుండడంతో కాశీలోని పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. -మిగతా 2 లో

## తెలంగాణలో ఏడాదిగా
# కౌరవ పాలన



- అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం
- రైతలు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు
- బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు

**నారాయణపేట, తరంగాలు**
తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper

# పరీక్షలే సర్వస్వం కాదు..

(మొదటి తరువాయి)

అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు. పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను' అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

(మొదటి తరువాయి)

తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

(మొదటి తరువాయి)

దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ

(మొదటి తరువాయి)

ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

(మొదటి తరువాయి)

ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

(మొదటి తరువాయి)

ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

(మొదటి తరువాయి)

పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు. తెలుగు రాష్టాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకీ ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి. ఇక వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం. తెలుగు రాష్టాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

(మొదటి తరువాయి)

హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

(మొదటి తరువాయి)

మరోవైపు, రైళ్లలో సీట్లు దొరకకపోవడంతో ప్రయాణికులు లోకో పైలట్ ఉండే ప్రాంతాల్లో కూర్చునే ప్రయత్నం చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో రైల్వేస్టేషన్ వెలుపల భక్తుల రద్దీ కారణంగా.. ఉత్తర రైల్వే ప్రాంతంలోని లఖ్‌నవూ డివిజన్ ఫిబ్రవరి 9 మధ్యాహ్నం నుంచి 14 అర్ధరాత్రి వరకు ప్రయాణికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మహాకుంభ్‌లోని ఎనిమిది రైల్వే స్టేషన్లు ప్రత్యేక రైల్వే సేవలను అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ కార్యక్రమం ప్రారంభమై 28రోజులు గడుస్తున్నా.. రద్దీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. దాదాపు 200-300 కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లే. గంటల కొద్దీ యాత్రికులు వాహనాల్లోనే ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనిమిస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్-కాన్పూర్, ప్రయాగ్‌రాజ్-లఖ్‌నవూ-ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్-వారణాసి-మిర్జాపూర్, ప్రయాగ్‌రాజ్-రేవా వెళ్లే జాతీయ రహదారుల్లో మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కొనసాగుతోంది.

# డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్





-హెలికాప్టర్ ద్వారా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి లో భూసర్వే...
-కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి కొనసాగుతున్న సర్వే....
-సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,10 ఫిబ్రవరి, తరంగాలు**
హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఖాజీపేట లోని సెయింట్ గ్యాబ్రి యల్ మైదానంలో సోమవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ ద్వారా 'నక్ష' పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటి పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా ఎంపిక చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2-డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారని దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాలలో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హై టెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి ఆఆకాంక్షలు, రేఖాంశాలను నమోదు జరుగుతుందని, దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందని టైటిల్ యజమానులు (హక్కుదారులు) ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ తీరును గుర్తించవచ్చునని మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యం (థీమ్)గా కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స్ నుండి ఈ సర్వే కొనసాగుతుందని వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని నేటి (మంగళవారం)లోగా సర్వే పూర్తి చేస్తారని వారం రోజుల తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను (ఇమేజెస్) అందజేస్తారని, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం హెలికాప్టర్ లో అమర్చిన సర్వే సంబంధిత పరికరాలు వాటి పనితీరును గురించి కలెక్టర్ సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, ఎంపీఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో తరంగాలు దినపత్రిక మరింత ముందుకు వెళ్లాలి..



-ఎంజిఎం హాస్పిటల్ ఆర్.ఎం. ఓ.డాక్టర్.అంబి శ్రీనివాస్

**వరంగల్ ప్రతినిధి,10ఫిబ్రవరి, తరంగాలు :**
అనతి కాలంలోనే తరంగాలు జాతీయ దినపత్రిక అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతుందని, భవిష్యత్తులో తరంగాలు దినపత్రిక మరింత ముందుకు వెళ్లాలని ఎంజిఎం హాస్పిటల్ ఆర్.ఎం. ఓ.డాక్టర్.అంబి శ్రీనివాస్ అన్నారు.వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ లోని ఆర్.ఎం. ఓ కార్యక్రమంలో తరంగాలు దినపత్రిక ఎడిటర్ గడ్డం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో తరంగాలు జాతీయ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్-2025 ను ఆర్.ఎం. ఓ.డాక్టర్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైంది అన్నారు. నిర్భయంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధం జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, ఎస్.ఎన్.సి.యు. డాటా ఎంట్రీ ఆపరేటర్ చిక్కులపల్లి పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10,(తరంగాలు)**
10వ తరగతి 2000 సంవత్సరం బ్యాచ్ ఆదివారం రోజు జడ్పీఎస్ఎస్ భీమారం స్కూల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఎం సువత్సల,ఆర్ కమల టీచర్ హేమలత, జ్యోతి,సుధాకర్, సదానందం, రాజేశ్వర్, జైపాల్ రెడ్డి, మహేందర్. విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి టీచర్స్ మాట్లాడుతూ ఈతరం విలువలు అంతరించిపోతున్నాయి. మీరు గుర్తుపెట్టుకున్నందుకు భగవంతుడి ఆశీస్సులు టీచర్స్ ఆశీస్సులు ఉంటాయని విద్యార్థులను దీవించారు.విద్యార్థులు అందరు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



# ఘనంగా జంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు



**కాజీపేట, 10ఫిబ్రవరి, తరంగాలు :**
కాజీపేట మండలం మడికొండ చౌరస్తా వద్ద జంగా రాఘవరెడ్డి అభిమాని పెనుకుల వినయ్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్టుగుట్ట చైర్మన్ రఘు చందర్,పిఎసిఎస్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్,బిల్లా రవీందర్, కుర్ల మోహన్, పస్కుల శంకర్,యాదవ రెడ్డి, అర్జున్, దువ్వ విజయ్, నాగరాజు, చిన్న కుమార్, కృష్ణారెడ్డి,రజిని, వేణు యాదవ్, కంచరపల్లి వెంకటయ్య,కొప్పుల నవీన్, నరసయ్య, సదానందం, వినయ్,చంటి,సామిల్,విష్ణు, కార్తీక్,సట్ల ఎంకన్న, శశి, బిక్షపతి, మెకానిక్ శ్రీనివాస్, వేలేరు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రావుల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు



**నెక్కొండ ఫిబ్రవరి 10( తరంగాలు):**
నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ముకేష్ హాజరై కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ,మువ్వ వెంకటేశ్వర రెడ్డి,మెట్టు నరసింహారెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్,అలంకాని పేట గ్రామ పార్టీ అధ్యక్షులు రాంపల్లి శ్రావణ్ కుమార్,శ్రీకాంత్, చిన్న సుబ్బారెడ్డి, మహ్మద్ అఫ్జల్,మహమ్మద్ హమీద్, బీర్రు కమల్,దుర్గాల అశోక్ మిట్టు, భానోత్ శ్రీకాంత్, మోతే విక్కి తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో రైతు నిరసన



**నెక్కొండ ఫిబ్రవరి 10( తరంగాలు):**
నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్, నెక్కొండ హై స్కూల్ సెంటర్లో శాంతియుతంగా రైతు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొణిజేటి బిక్షపతి, చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, మహమ్మద్ అన్సారోద్దీన్, ఈదునూరి యాకయ్య, తోట సాంబయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, గరికపాటి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, జుట్టు కొండ వేణుగోపాల్, బొడ్డుపల్లి రాజు, పొడిశెట్టి సత్యం, కారింగుల సురేష్, మహమ్మద్ మదర్, మహమ్మద్ బీబి, ఈదునూరి శ్రీనాథ్, పోలిశెట్టి చరణ్, మార్క వెంకటేష్, ఆకులపెల్లి నరేష్, మహమ్మద్ జహీర్, బూరుగు బుచ్చయ్య, మైదం రాజు, బత్తిని యాకయ్య, పలుసం ముత్తయ్య, రేగుల అశోక్, రాపాక విజేందర్, ఆగే సాంబయ్య, కొట్టం దేవేందర్, పనికెర రాజు, కందిక వెంకన్న, కందిక రాజు, కొంగర సూర్యారావు, పనికెర సోములు, బొమ్మరబోయిన బిక్షపతి, బండారి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మోసం



**నెక్కొండ ఫిబ్రవరి 10 ( తరంగాలు):**
నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సంగని సూరయ్య ఆధ్వర్యంలో చంద్రుగొండ గ్రామపంచాయతీ వద్ద రైతు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలల కాలం గడుస్తున్న ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని పూర్తి చేయడం లేదని అన్ని హామీలు అసంపూర్తిగా ఇస్తూ అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. నేటి వరకు రెండు లక్షల రైతు రుణమాఫీ 50శాతం పూర్తి కాలేదని రైతు భరోసా15000వేల కి దిక్కు లేదని రైతు ఆత్మీయ భరోసా 12000 వేల రూపాయలకు కొరకు పేద రైతులు ఎదురు చూస్తు ఉన్నారు. వడ్లకు బోనస్ గా 500 రూపాయలు అటుకెక్కిందని ఈ విధంగా అనేక రకాల పథకాలను మరిచిపోయి సోమరిపోతులుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మారిందని ఈ నిరసన కార్యక్రమం చేపట్టునట్లు తెలిపారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చినటువంటి అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ బక్కి రాజమ్మ సాంబయ్య,మాజీ ఉప సర్పంచ్ ఎర్ర సతీష్, పార్టీ అధ్యక్షులు సిరిపోతుల సురేష్, డాక్టర్ వెంకన్న,మాజీ అధ్యక్షులు సంగని రాజు, సంగని సుధాకర్,కందిమల్ల కర్ణాకర్,సతీష్, బక్కి శివ, బెజ్జం యాకంబ్రం, శ్రీనివాస్, కన్నె కృష్ణ, వడ్డే మహేష్, బక్కి స్వామి,ఎల్లస్వామి,పార్టీ ముఖ్యనాయకులు రైతులు యువకులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**నల్గొండ ఆర్సీ, 10 ఫిబ్రవరి,తరంగాలు :**
మమతా స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం హైదరాబాద్ లోని ఉలవచారు రెస్టారెంట్లో నిర్వహించారు. 1995- 96 బ్యాచ్కు చెందిన విద్యార్థులంతా ఒక దగ్గర కలుసుకొని తమ అనుభవాలను, కష్ట సుఖాలను పంచుకున్నారు. 2023లో 2024 లో రెండు సంవత్సరాలు ఘనంగా నిర్వహించుకుని 2025లో కూడా ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాగే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మమత స్కూల్ పూర్వ విద్యార్థులు మాధగోని రామకృష్ణ,రుద్రయ్య, గోలి సైదులు,శ్రీహరి, ఎండి సయ్యద్, కళెం నాగరాజు, కొత్తపల్లి అశోక్, సింగం వెంకటరమణ, బుర్ర నాగరాజు,ఎస్కే నయిమ్,సతీష్ రెడ్డి, రమేష్, హనుమంతరావు, శ్రవణ్ కుమార్,కపిల్ ప్రసాద్, బాబురావు, శ్రీను,కిరణ్, గోవర్ధన్, శ్రీనివాస్ గౌడ్, పరమేష్,శ్రీలత, అన్నపూర్ణ,శారద, శ్రీలత కునూరు, అన్నపూర్ణ, జ్యోతి, స్వప్న, శిరీష,ఉజ్వలత పాల్గొన్నారు.

# తరంగాలు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**-ఆవిష్కరించిన (పీ.పి యూనిట్) ఎం.జీ.ఎం. హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్.మెరుగు.యశస్వినీ**

**వరంగల్ ప్రతినిధి,10 ఫిబ్రవరి, తరంగాలు:**
తరంగాలు దినపత్రిక నూతన సంవత్సర -2025 క్యాలెండర్ ను జాతీయ పత్రిక తరంగాలు చైర్మన్ గడ్డం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్.మెరుగు యశస్విని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడంలో తరంగాలు దిన పత్రిక ముందు భాగంలో ఉందని అన్నారు.ప్రజా సమస్యలు మరింత వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎం.జి.ఎం. హాస్పిటల్ (యు.ఎఫ్.డబ్లు.సి.)అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సూపర్వైజర్ నర్మద, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఏ.ఎన్.ఎం.కోమల, సోనీ ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపుతో బీసీల రాజ్యాధికారానికి బాట













**-టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్**

**హనుమకొండ / ఫిబ్రవరి 10 తరంగాలు :**
వరంగల్ నల్లగొండ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపు ద్వారా బీసీల రాజ్యాధికారానికి బాట పడుతుందని స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సబ్బండవర్గాల మద్దతుతో తాను నామినేషన్ వేశానని, ఉపాధ్యాయ మిత్రుల ఆశీర్వాదంతో చట్టసభలో అడుగుపెడతానని విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం నాడు మర్రిగూడ బైపాస్ నుంచి కలెక్టరేట్ వరకు బైకులు, కార్లతో సుందర్ రాజ్ యాదవ్ ర్యాలీ సాగింది. ఈ నామినేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ సుందర్ రాజుకు మద్దతుగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణలో బీసీ శకం ఆరంబమైందనీ, పిడికెడు మందిలేని అగ్రవర్ణాల ఆధిపత్యానికి త్వరలో తెరపడబోతున్నదని అన్నారు. 92 శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓటర్లు ఉన్న ఎన్నికల్లో 8 శాతం ఉన్న ఓసీలను ఇప్పటి వరకు గెలిపిస్తూ వచ్చామని, ఇకముందు అలా జరగదని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమస్యలు పరిష్కారం కావాలన్నా, తెలంగాణలో సామాజిక న్యాయం జరగాలన్నా సుందర్ రాజ్ యాదవ్ గెలుపుతోనే అది మొదలవాలని చెప్పారు. బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన కులగణన తప్పని నిరూపితం అవుతుందని, అందుకు సుందరన్న గెలుపే నాంది కావాలని చెప్పారు. సుందరన్న గెలవాలనే సామాజికంగా, రాజకీయంగా తెలంగాణలో అనేక మార్పులు వస్తాయని, ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాల ఉపాధ్యాయులు ఈసారి ఓటు బీసీ బిడ్డకే అంటున్నారని చెప్పారు.

# 18 మంది 27 సెట్ల నామినేషన్లు

**నల్గొండ ఆర్సీ,ఫిబ్రవరి 10, తరంగాలు:**
వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజు సోమవారం (18 )మంది అభ్యర్థులు (27) సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ తరపున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరపున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరపున బండారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్, పింగిలి శ్రీ పాల్, ఎస్. సుందర్రాజు, పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డి లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు




దాఖలు చేయగా, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తాటికొండ వెంకట రాజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జెట్టి శంకర్ ,బండారు నాగరాజు, గంగిరెడ్డి




కోటిరెడ్డి, తండు ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు.సోమవారం మొత్తం (18) మంది అభ్యర్థులు( 27) నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

# ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి ,10 ఫిబ్రవరి, తరంగాలు**

జిల్లాలో ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.సోమవారం కలెక్టరేట్లో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం,అలాగే వ్యాపారాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, ఆహార పదార్థాలతో వ్యాపారాలు చేసేవారు నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఆహార భదత నిబంధనల గురించి ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైనది తయారు చేసి విద్యార్థులకు అందించాలని, తప్పనిసరిగా ఉపాధ్యాయులు భోజనం చేసి ఆహార నాణ్యతను పరీక్షించాలని చెప్పారు. అంగన్వాడీల్లో, అందించే పౌష్టికాహారం, పాలు, గుడ్లు తదితరవి,ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు.జిల్లాలో ఆహార వ్యాపారం చేసే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో తనిఖీ చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఎస్ డిఓ కిష్టయ్య, జిల్లా పరిశ్రమల అధికారి సాలమాన్ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# శవ పరీక్షల కేంద్ర నిర్వహణ పటిష్టంగా జరగాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి,10 ఫిబ్రవరి, తరంగాలు**

ఎంజీఎం ఆసుపత్రిలో శవ పరీక్షల కేంద్ర నిర్వహణ పటిష్టంగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో శవ పరీక్షల కేంద్ర నిర్వహణపై జరిగిన సమావేశంలో కలెక్టర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శవాల పోస్టుమార్టం సకాలంలో జరిగి గౌరవంగా పంపేలా ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెడికల్, ఫోరెన్సిక్, మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో పోస్టుమార్టం త్వరతంగా నిర్వహించాలన్నారు. మార్చురీకు వెంటనే మంచినీటి పైప్ లైన్ వేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మార్చురీలో సీసీ కెమెరా ఆడియో రికార్డింగ్ తో సహా ఏర్పాటు చేయాలని, తక్షణమే ఆటో మాడ్ లో జనరేటర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎంజీఎం సూపరింటెండెంట్ ను ఆదేశించారు.అనాథ శవాలను న్యాయబద్ధంగా 72 గంటల్లో పంచనామా చేసి ఖననం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తగినంత సెక్యూరిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారిని ఆదేశించారు. శవాలను కప్పుటకు అవసరమైన తెల్ల వస్త్రాన్ని, బాక్సులు తదితరవి సమకూర్చాలని ఆదేశించారు. నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా అధికారులు ఆకస్మికంగా మార్చురీను పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, ఆర్ఎంఓ శ్రీనివాస్,ఫోరెన్సిక్ ప్రొఫెసర్ లక్ష్మణరావు, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్,ఎస్ఐ సాంబయ్య,డి ఈ రంగారావు,తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో స్నానమాచరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య









**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 10(తరంగాలు):**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళలో పుణ్య స్నానాల కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుంభమేళలో పాల్గొని పుణ్య స్నానాలను ఆచరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మహా కుంభమేళలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడంతో తన జీవితం ధన్యమైంది అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్య స్నానం ఆచరించడం జరిగిందన్నారు.

# కోటగుళ్ళ గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ





**గణపురం,ఫిబ్రవరి 10 (తరంగాలు):**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు వరంగల్ కు చెందిన నేరేడు కోమ్మ నర్సింగరావు, శైలజ దంపతులు, వివాహ వార్షికోత్సవం సందర్భంగాగణపురం మండల కేంద్రానికి చెందిన ప్రసాద్ హెూటల్ నిర్వాహకులు రెబ్బ ప్రసాద్ నాగమణి దంపతులు, థౌసండ్ క్వార్టర్స్ కు చెందిన సింగరేణి ఉద్యోగి కుందేళ్ళ జ్యోతి, చిన్నయ్య దంపతులు దాన బస్తాలను అందజేశారు. సోమవారం రుద్రాభిషేకం అనంతరం దాన బస్తాలను అందజేసిన దంపతులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆలయానికి దాన బస్తాలు అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఆర్టిజన్ కార్మికులకు యూనిఫామ్ అందజేత



**గణపురం, ఫిబ్రవరి 10 (తరంగాలు)**

మండలంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అర్టీజన్ కార్మికులకు యూనిఫాంను కేటిపిపిసంస్థ సోమవారం అందజేశారు .కెటిపిపి యాజమాన్యం విద్యుత్ సంస్థ కాంట్రాక్టు కార్మికులుగా ఉన్న వారిని స్టాండింగ్ ఆర్డర్స్ ఆక్ట్ 1946 మరియు రూల్స్ 1953 టీజీ 217/2017 ద్వారా అర్టీజన్ కార్మికులు గా ఇండస్ట్రియల్ రిలేషన్స్ లో విలీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.విద్యుత్ శాఖ లో ఓ అండ్ యం కార్మికులకు ,అర్టీజన్ కార్మికులకు యూనిఫాం క్లాత్ ఇవ్వాలని కోరగా ఎట్టకేలకు 6 సంవత్సరాల కెటిపిపి లోని అర్టీజన్ కార్మికులకు అందించినందుకు జెన్ కో, కెటిపిపి యాజమాన్యంకు చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ కు కేటిపిపి ఆర్టిజన్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మామిండ్ల నాగరాజు, బొమ్మకంటి రాజేందర్, బీరెల్లి రాజు, రమేష్, ధర్మారావు, షీరాజ్, రవిందర్ వేణు, రమేష్, రాజు రాకేష్ నెల్సన్ మల్లయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు

# ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ నూతన బ్రాంచ్ ఘనంగా ప్రారంభం






**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 10(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో భారత్ పెట్రోల్ పంపు ఎదురుగా నూతనంగా ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ బ్రాంచ్ నీ రీజినల్ మేనేజర్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి హైదరాబాద్ మరియు ఇతర బ్రాంచిల్లో విజయవంతముగా సేవలను అందిస్తూ నడుపుతున్నామన్నారు. అలాగే భువనగిరి పట్టణంలో కూడా ఈ బ్రాంచ్ ప్రారంభించాము అని తెలిపారు . తమ బ్రాంచ్ నందు గోల్డ్ లోన్, మైక్రో ఫైనాన్స్, గోల్డ్ కాయిన్ ఆర్నమెంట్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ మనీ ట్రాన్స్ఫర్స్ , డిపాజిట్ తదితర సేవలు అందిస్తున్నామని మా భువనగిరి బ్రాంచ్ లు సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం మోహన్ రెడ్డి, బ్రాంచ్ ఇంచార్జ్ షరీఫ్, ప్రవీణ్, పరమేష్, మహేష్, యాదగిరిగుట్ట సీనియర్ జర్నలిస్ట్ రాజు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 10(తరంగాలు):**
ఈ ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన పవిత్రమైన వృత్తి ఇంకొకటి లేదని శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు. సోమవారం రోజున పాఠశాలలో 'స్వపరిపాలన దినోత్సవం' ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత ఆ పిల్లల క్షేమాన్ని, ఉజ్వల భవిష్యత్తును కోరుకునేది విద్యాబుద్ధులను నేర్పే గురువు మాత్రమే. అందుకే గురువుకు అంతటి ఉత్కృష్టమైన స్థానాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ ఉత్సవంలో వివిధ పదవులు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా చరణ్ నాయక్, ఎంపీగా అన్వార్, ఎమ్మెల్యేగా అఖిల్ యాదవ్, డిఇఓగా ఓ అక్షయ, డిప్యూటి ఈఓగా సాత్విక్, ఎంఇఓగా భవాని, ప్రిన్సిపాల్ గా లోకేశ్, వైస్ ప్రిన్సిపాల్ గా మహేశ్వరి, కలెక్టర్ గా రాంచరణ్, డాక్టర్లుగా వర్షిత, శాలిని, ఉపాధ్యాయులుగా సాయిప్రసన్న, బి అక్షయ, ప్రణీత్ కుమార్, జి అక్షయ, ఐశ్వర్య చౌదరి, నవ్య తదితరులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక పాల్గొన్నారు.

## సమగ్ర సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి సదస్సు

-పాల్గొన్న ఎంఆర్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ
-రెడ్డి జాగృతి సంస్థ ఆధ్వర్యంలో తాజ్ దక్కన్ హోటల్లో





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 10(తరంగాలు):**
హైదరాబాద్ తాజ్ దక్కన్ హోటల్ లో సోమవారం రోజు రెడ్డి జాగృతి సంస్థ ఆద్వర్యంలో జరిగిన సమగ్ర సమ్మిళిత, ఆర్థిక అభివృద్ధి సదస్సులో ఎంఆర్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. సామాజిక న్యాయం , సమానత్వం , పేదరిక నిర్మూలన మీద ఈ సదస్సులో మంద కృష్ణ మాదిగ సందేశం ఇచ్చారు. ఈ సదస్సును రెడ్డి జాగృతి జాతీయ అధ్యక్షులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేశారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించండి

-ప్రజావాణిలో ప్రజల విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 10(తరంగాలు):**
లక్ష్మీదేవిపల్లి మండలంలో నివాసం ఉంటున్న తమకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రజలు సోమవారం కలెక్టరేట్ల జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టు మల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీ కొయ్య కమ్యూనిటీకి చెందిన ప్రజలు గత 15 సంవత్సరాల నుండి గంగమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. గట్టుమల్ల గ్రామానికి తమ గ్రామానికి మధ్య 3 విద్యుత్ స్తంభాలు అవసరమని తెలిపారు. పిల్లలకు ఆధార్ కార్డు కోసం ఆధార్ కేంద్రాలకు వెళితే జనన ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జనన ధ్రువీకరణ పత్రం తీసుకోలేదని విద్యుత్ సరఫరాతో పాటు పిల్లలకు ఆధార్ కార్డులు ఏర్పాటు చేసే విధంగా అవకాశం కల్పించాలని ప్రజలు కోరారు. స్పందించిన అధికారులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాము పవన్ కళ్యాణ్ స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణనపై కాంగ్రెస్ కాకి లెక్కలు





-ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్
-యాదాద్రి-భువనగిరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 10(తరంగాలు):**
బీసీ కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి. అసెంబ్లీలో లఘు చర్చతో లాభం లేదు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు ? "మేమెంతుంటే మాకంత వాటా" అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారు. ఆ ప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు మొత్తం కలిపి 56 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి. రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇళ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలింది. 2014 లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర సర్వేలో 1.03 కోట్ల ఇళ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలింది. అప్పుడు నాలుగేళ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇళ్ళు పెరిగాయి. 2014-2024 వరకు పదేళ్ళలో ఎన్ని ఇళ్ళు ఎంత జనాభా ఉండలి? ఎన్ని కుటుంబాలు పెరగాలి ? కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని చెబుతుంది. జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెప్తుంది. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇల్లు పెరిగితే 2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలి. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరం. ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేయ్యేసుకుని చెప్పాలి. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్లు పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి. తక్షణమే రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్నాటకలో చేసింది. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నది. సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కువ తేలింది. ఈ సర్వేలో చాలా ఎక్కువ కనిపిస్తోంది. దీని వెనుక మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలి. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా ? సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారు. సకల జనుల సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారు అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు.

# అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి





-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
-వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలి

**ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 10(తరంగాలు) ఖమ్మం :**
ప్రజలకు ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ దగ్గర మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వద్ద వెలుగు మట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసే విధంగా ఆర్చి ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు రెండు వైపుల నుంచి జరగాలని, మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసేలా సమాచార బోర్డులను సమీకృత కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్కు వచ్చేందుకు వీలుగా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని అన్నారు. అర్బన్ పార్కుకు ప్రత్యేకంగా బస్సు సర్వీస్ నడిపేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. హైదరాబాదులోని ప్రగతి రీసార్ట్ ను ట్రెడిషనల్ ప్లాంట్స్ తో ఆకర్షణీయంగా తయారు చేశారని, అదే రీతిలో వెలుగుమట్ల అర్బన్ పార్కును ఆకర్షణీయంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని ,ఒకసారి ప్రగతి రీసార్ట్ కు వెళ్లి పరిశీలించి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వీలైనంత అధికంగా బెస్ట్ వ్యూస్ కనిపించేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులు ఇక్కడ ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల మన పార్క్ కు మంచి గుర్తింపు రావాలని అన్నారు. పార్క్ లో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన సైకిల్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పార్క్ కు ప్రజలు వచ్చి వన భోజనాలు చేసే విధంగా ఏర్పాటు ఉండాలని అన్నారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యూ పాయింట్ దగ్గర చేపడుతున్న నిర్మాణాలు పరిశీలించి, సూచనలు చేశారు. క్యాంటీన్ పూర్తి ప్లాస్టిక్ రహితంగా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశల వారిగా అర్బన్ పార్క్ పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, అటవీ బీట్ అధికారులకు యూనిఫామ్, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిత, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి పర్యటన

**కేసముద్రం,ఫిబ్రవరి 10, (తరంగాలు)**
కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రిన్సిపాల్ నవీన్ ఆదేశాల మేరకు హెల్త్ కేర్ ప్రవళిక ఆధ్వర్యంలో ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ హెచ్ ఈవో బిక్షపతి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరుపడకలు ఇంజక్షన్ల గది, డెలివరీ గది, ఆపరేషన్ గది విద్యార్థులకు వాటి యొక్క ప్రత్యేకతను తెలియజేస్తూ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా వివరించి తెలియపరిచారు. ఏఎన్ఎం కవిత మాట్లాడుతూ టెటనస్ ధనర్వాతం గూర్చి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, కవిత, హరిత, సంధ్య, ఉపాధ్యాయులు ప్రవళిక, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో రేకుల షెడ్ నిర్మాణం

-పెందలకడనే లేచి చదివితే మొద్దులు కూడా బుద్ధుడు అవుతాడు

-మోటకొండూరు విద్యాధికారి రఘురాంరెడ్డి,చేయుత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 10(తరంగాలు):** పెందలకడనే లేచి చదివితే చదువులో వెనుక బడిన వారు మొద్దులు కూడా బుద్ధుడు లా తయారు అవుతారని ప్రముఖ కవి,గాయకుడు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి అన్నారు.ఆయన సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డిల ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంటశాల కోరకు నిర్మించిన రేకుల షెడ్డును చంద్రకళ, వెంకట్ రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి పట్టుదలతో చదివి ర్యాంకులు సాధించాలని,మంచి ర్యాంకులు సాధించిన వారికి చేయూత, కంది పౌండేషన్ ల ఆధ్వర్యంలో తగిన పారితోషికం అందించనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కే రఘురాంరెడ్డి మాట్లాడుతూ కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన రేకుల షెడ్డు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందని, గత రెండు సంవత్సరాల నుంచి ఈ షెడ్డు నిర్మాణానికి చూస్తున్నామని ఎండకు వానకు కోతుల బెడదతోటి చాలా ఇబ్బందులు పడ్డామని నిర్మాణానికి సహకరించిన కంది పౌండేషన్ ఇంతింతై వటుడింతై అన్నట్లు బాగా అభివృద్ధి చెంది మండలంలోనే కాకుండా జిల్లా,రాష్ట్ర స్థాయిలో చదివే పేద విద్యార్థులకు బాసటగా నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు నాగిరెడ్డి, శ్వేతా రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న బిఆర్ఎస్ సోషల్ మీడియా

-యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలో గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి. సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిపై భారత రాష్ట్ర సమితి నాయకులు చర్చకు సిద్ధమా. భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందిన తరువాత నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి కాలువైన బునాది గాని కాలువ,ధర్మారెడ్డి పెల్లి కాలువ, పిలాయి పెల్లి కాలువలకు దాదాపు 500 కోట్లు నిధులు తీసుకురావడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డి గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న శేఖర్ రెడ్డి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లయిన కొత్త రేషన్ కార్డు అయినా సాగు నీటి కాలువల కోసం నిధులు తేగలిగినాడ నియోజకవర్గంలో అనిల్ కుమార్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా సర్వేల పేరుతో ప్రజలను అయోమయంలో పడేస్తుంది. ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని తెలిపారు.

# వెదురు సాగుతో అధిక లాభాలు







-రైతుల ఇంట సిరుల పంట

-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 10(తరంగాలు):** వెదురు సాగు చేయడం వల్ల రైతుల ఇంట సిరుల పంట పండినట్టేనని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చుంద్రుగొండ ములకలపల్లి గుండాల మండలాల ఏపిఎంలు ఏపీవోలు సీసీలు ఎఫ్ పి సీలు వివో ఏసీలు అటవీ శాఖ సిబ్బందికి వెదురు పెంపకంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల 18 వేల వెదురు సాగు లక్ష్యంని కచ్చితంగా చేరుకోవాలని అందుకుగాను ఇండస్ట్రీస్ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారు జిల్లాలో వెదురు సాగు చేయడానికి సులభమైన పద్ధతులు వివిధ రకాల వెదురు సాగు వెదురు సాగు వల్ల ఉపయోగాలు వెదురు ఉత్పత్తులు తదితర వాటి మీద రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చంద్రుగొండ ములకలపల్లి గుండాల మండలాలలోని భూములు వెదురు సాగుకు ఎంతో అనుకూలమని అదేవిధంగా సాగుకు అవసరమైన నీటి వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎవరైతే ఐదు ఎకరాల వ్యవసాయం చేస్తూ బోరు సౌకర్యం వున్నటువంటి రైతులు ఒక ఎకరం వెదురు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద రైతులు వారికున్న భూముల్లో ఒక ఎకరం చిన్న రైతులు అర ఎకరంలోనైనా వెదురు సాగు చేపట్టాలని దాని ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు అన్నారు. మునగ వెదురు సాగు అన్ని సమస్యలకు పరిష్కారమని కలెక్టర్ అన్నారు. మునగ సాగు ద్వారా స్వల్ప కాలంలోనే ఆదాయం సమకూరుతుందని వెదురు సాగు ద్వారా ఎఫ్ డి లా ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం చేకూరుతుందన్నారు. వెదురును ఉపయోగించి కేవలం ఫ్లోరింగ్ ప్యానలింగ్ మాత్రమే కాకుండా ఇప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో బొగ్గు వినియోగంతో ఎక్కువ వాయు కాలుష్యం ఏర్పడుతుందని దానికి బదులు వెదురు గుళికలు వినియోగించడం జరుగుతుందన్నారు. తద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా వెదురు గుళికలు అవసరం పడుతున్నాయని ఈ అవసరమే వెదురు సాగును లాభాల బాటలో నడిపించనుందని తెలిపారు. అంతేకాకుండా నంద్యాలలో పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ వారు వెదురు కొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జిల్లాలో జామాయిల్ సాగుకు సమానంగా వెదురు సాగు చేపట్టాలని ఆ దిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆదివాసీల అభివృద్ధికి వెదురు సాగు ఒక్కటే మార్గమని వెదురు సాగు ద్వారా ఆదివాసీల సాంప్రదాయ వస్తువుల తయారీ చేపట్టవచ్చని అదేవిధంగా పోడు వ్యవసాయంలో వెదురు సాగు చేపట్టేలా అటవీశాఖ అధికారులు ఆదివాసీలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ రమ్య, డాక్టర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్లు అమృత, అక్షయ్, టెక్నికల్ మేనేజర్ కుసుమకుమారి, మూడు మండలాల అవి శాఖ అధికారులు ఏపీఎంలు ఏపీవోలు సీసీలు ఎఫ్ పి సి లు వివో ఏసీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు కిలోల గంజాయి పట్టివేత

-ముగ్గురు నిందితులు అరెస్ట్

-మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య




**కేసముద్రం,ఫిబ్రవరి 10, (తరంగాలు)** అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం అయిందని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 11:00 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఉప్పరపల్లి క్రాస్ రోడ్ దగ్గర ముగ్గురు వ్యక్తులు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారని సమాచారం రాగా అట్టి విషయంలో కేసముద్రం ఎస్సై మురలీదర్ రాజ్, తన సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని పట్టుకోవడం జరిగింది.నాలుగో వ్యక్తి నబీన్ ప్రధాన్ పరారిలో ఉన్నట్లు మరియు ఇట్టి కేసులో ప్రతిభ కనబర్చిన రూరల్ సీఐ సర్వయ్య,ని,కేసముద్రం ఎస్సై మురలీధర్ రాజ్,నరేష్, రామకృష్ణ,చంద్రయ్య,మధు లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,అభినందించారు.ల

# వక్స్ బోర్డు స్థలాలు ఆక్రమణ కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి

-మహమ్మద్ రియాజ్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 10(తరంగాలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న వక్స్ బోర్డు స్థలాలు ఆక్రమణకు గురి కావడం జరిగిందని దీనిపై విచారణ చేసి ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకుని వక్స్ బోర్డు కు అప్పగించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్స్ బోర్డు స్థలాలు ఆక్రమణ గురై సంవత్సరాలు గడుస్తున్నా ఎవరు పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. కబ్జా చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వక్స్ బోర్డు భూములు కబ్జాలు ఎక్కడెక్కడ అయ్యాయో వాటిని రక్షించి హద్దులు నిర్ణయించి చుట్టూ కంచె వేసి కాపాడాలని పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణంలో పూ్యన్ బస్తి గణేష్ టెంపుల్ ఏరియా బర్లీ ఫీట్ మరికొన్ని వార్డులలో వక్స్ బోర్డు స్థలాలు కబ్జాకు గురు కావడంతో పాటు వాటికి మున్సిపాలిటీ ఇంటి నెంబర్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తాసిల్దార్ పట్టాలు ఇచ్చారని సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొన్నారు. వక్స్ బోర్డు స్థలాలకు కేటాయించిన ఇంటి నెంబర్లను పట్టాలను రిజిస్టర్ చేసిన ఆన్లైన్లోనూ వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గణేష్ టెంపుల్ ఏరియాలో పెద్ద ఎత్తున ఎత్తైన భవనాలు నిర్మిస్తున్న ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై తెలంగాణ లోకాయుక్త సంస్థలో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. భూములు కాపాడాలని వచ్చిన ఆర్డర్ కాపీని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా భూములలో ఇచ్చిన ఇంటి నెంబర్లు పట్టాలు రిజిస్ట్రేషన్లు ప్రభుత్వ రికార్డుల నుంచి తొలగించి బోర్డుకు అప్పగించాలని కోరారు. భూముల గురించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు పెట్టుకున్న నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పట్టణ తహసిల్దార్ ఎలాంటి సమాచారం ఇవ్వలేదని చెప్పారు. ప్రజావాణిలో రెవెన్యూ కార్యాలయాల్లో ఇన్వార్డులలో చాలాసార్లు దరఖాస్తు చేసుకున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వక్స్ బోర్డు భూములను కాపాడాలని మహమ్మద్ రియాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, మండల సెక్రెటరీ షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ అధికారి కిన్నెర యాకయ్య



**నర్సింహులపేట ఫిబ్రవరి 10 తరంగాలు** ప్రజల మనిషి, మండల ఆదర్శ అధికారి ఎంపీడీవో కిన్నెర యాకయ్య అని మండల బిఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవోగా పదోన్నతి పొందిన సందర్భంగా బండి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్చాను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ.. పేదల కోసం నిరంతరం పనిచేసే అధికారి ఎంపిడిఓ కిన్నెర యాకయ్య అని ఆయన పేర్కొన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఎంపీడీవో కిన్నెర యాకయ్య కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నాగన్న, గ్రామపట్ట అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు మదర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పి ఆర్ ఏఈ



**తరంగాలు/సంగెం**
పదివేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన పంచాయతీ రాజ్ ఏఈ రమేష్. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని కుంటపెల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం ఏ రమేష్ ను పర్మిషన్ కోసం సంప్రదించగా, ఇంటినిర్మాణ అనుమతి కోసం 80వేల డబ్బులు డిమాండ్ చేశాడు. బాధితుడు దిక్కుతోచని స్థితిలో ఏసీబీ అధికారులను సంప్రదించాడు. స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఏఈ రమేష్ ఎలాగైనా వలవేసి పట్టుకోవాలని హనుమకొండలోని ఏ ఈ ప్రయివేట్ ఆఫీస్ లో 10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతనితోపాటు అసిస్టెంట్ గా పనిచేస్తున్న సారయ్యను ఏసీబీ అధికారులు పట్టుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. ఏసీబీకి పట్టుబడ్డ ఏఈ రమేష్ గతంలో మండల స్పెషల్ ఆఫీసర్ గా ఎన్నో పరిమిషన్ల కోసం బిల్లుల కోసం మాజీ సర్పంచులను ఎంపిటిసి లను తన ప్రైవేటు ఆఫీసు చుట్టూ తిప్పుకుంటూ నానా ఇబ్బందులకు గురి చేశారని మండలంలోని పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అవినీతి తిమింగలాన్ని పట్టుకున్నందుకు ఏసీబీ అధికారులకు వాళ్లు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఇంకా ఏసీబీ దాడులు చాలా జరగాలని అవినీతి తిమింగలాలను పట్టుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## యూత్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ కోసం ఆర్థిక సహాయం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 10,(తరంగాలు):**
మండల కేంద్రంలోని స్టేషన్ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య నివాసం నందు యూత్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ కోసం10000రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో రాబోవు రోజులో యువతను అన్ని విధాలుగా ఆదుకుంటానని,ఏకైక లక్ష్యం యువతలో ఐక్యమత్యం, పోటీతత్వం పెరగలి.చెడు మార్గాలకు దూరంగా ఉండి మంచి లక్ష్యాలను ఏర్పరుచుకొని తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని అన్నారు .మండలంలో ప్రభుత్వ నిధులతో అభివృధి కార్యక్రమాలతో పాటుగా యూత్ కు అన్ని విధాలుగా ఆదుకుంటాను అని తెలిపారు.యుక్త వయసులో గంజాయికి అలవాటు పడి గంజాయి సేవించి మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని అన్నారు.ఒక్కసారి గంజాయి, డ్రగ్స్ కి అలవాటు పడితే ఆర్థికంగా ఆరోగ్యంపై అనేక రకాలుగా ప్రభావం పదుతుందని అన్నారు. గ్రామంలో యూత్ సభ్యుల శ్రమదానం చేస్తూ గ్రామానికి యూత్ ఒక ఆదర్శంగా నిలవాలని అన్నారు.అలాగే యువత ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వారితో పాటుగా అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధించిన జిల్లా పరిషత్ కల్వల విద్యార్థులు

**కేసముద్రం,ఫిబ్రవరి 10, (తరంగాలు)**




డిసెంబర్ 2024 నెలలో జరిగిన ఎన్.ఎం.ఎం.ఎన్ జాతీయ స్థాయి స్కాలర్షిప్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల చెందిన 8వ తరగతి విద్యార్థులు బోగోజు శ్రీనిధి,కూన శివ,గణేష్ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవ్వగా మండలంలో ఆ స్కాలర్ షిప్కు ఎంపికైన ఏకైక పాఠశాలకావడం గర్వకారణం అని అన్నారు.దీంతో ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్ షిప్ వస్తుందని తెలిపారు.దీంతో తొమ్మిదవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు నెలకు ఒక వెయ్యి రూపాయలు చొప్పున సంవత్సరమంతను, అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బేతి సత్యనారాయణ,ఆర్,బిక్షపతి, యం యాకంబ్రం,వి.రాజేంద్ర చారి,బి.బాలశౌ రెడ్డి, కే. రాములు,ఎం.శ్రీనివాస్,ఎండి. జుబేర్ అలీ,వి. రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్,జీ. నాగరాజు, ఏ.లింగయ్య సిఆర్పి.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగులతో చర్చించిన కలెక్టర్



**ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 10(తరంగాలు) ఖమ్మం:**
దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు తమ సమస్యలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి పత్రాన్ని అందించి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఆటో స్టాండ్ ఒకే సంఘానికి కాకుండా వివిధ సంఘాలకు లేదా టెండర్ రూపంలో ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బిజీ సెంటర్ లలో స్ట్రీ టీ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని,పేద,దివ్యాంగ మహిళలకు కూడా టీ స్టాల్స్ కేటాయిస్తామని, వివరాలు అందించాలని సూచించారు.దివ్యాంగుల కుటుంబ పరిస్థితులను,స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే ఇందిరమ్మ ఇండ్లలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా విడతల వారీగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందుతాయని,ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. స్వయం ఉపాధి క్రింద యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి గల దివ్యాంగుల పేర్లు,దరఖాస్తులు అందించాలని, మహిళలు ఎవరైనా ఉంటే మహిళా శక్తి క్రింద అందిస్తామని,పురుషులకు ఇతర పథకాల క్రింద,బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్ కంటే ముందే దివ్యాంగులు ఏర్పాటు చేసే వ్యాపారం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.జిల్లాలో మహిళా శక్తి క్రింద మహిళలకు వ్యాపారాలు చేయడం పట్ల శిక్షణ అందిస్తున్నామని,ఆసక్తి గల దివ్యాంగులు ఉంటే వారికి కూడా లాభసాటిగా వ్యాపారాలు చేయటం, అవసరమైన అనుమతులు, పెట్టుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేశామని,దివ్యాంగుల సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించడం జరిగిందని అన్నారు.నగరంలో వచ్చే మాల్స్, ఇతర నిర్మాణాలకు కూడా ర్యాంపులు ఉంటేనే అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు,ఉపాధి కల్పనకు గల అవకాశాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు పెంచినాకే ఎన్నికలు నిర్వహించాలి

-బిఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల మాజీ ఎంపీటీసీ పోరం అధ్యక్షులు సట్ల వెంకన్న

**కేసముద్రం, ఫిబ్రవరి 10(తరంగాలు)**
బీసీ కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ కేసముద్రం మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సట్ల వెంకన్న, అన్నారు.స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి.అసెంబ్లీలో లఘు చర్చతో లాభం లేదు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు ? "మేమెంతుంటే మాకంత వాటా" అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారు.ఆ ప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు మొత్తం కలిపి 56 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి. రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇళ్లు, 3.5 కోట్ల జనాభా



ఉన్నట్లు తేలింది. 2014 లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర సర్వేలో 1.03 కోట్ల ఇళ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలింది. అప్పుడు నాలుగేళ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇళ్ళు పెరిగాయి. 2014-2024 వరకు పదేళ్ళలో ఎన్ని ఇళ్ళు ఎంత జనాభా ఉండలి? ఎన్ని కుటుంబాలు పెరగాలి ? కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని చేబుతుంది. జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెప్తుంది. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇల్లు పెరిగితే 2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలి. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరం. ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేయ్యేసుకుని చెప్పాలి. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్లు పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలి. తక్షణమే రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.

# ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సతీమణి జన్మదిన వేడుకలు

-జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన......శంతన్ రామరాజు దంపతులు.
-ఈ సంవత్సరాంతానికి ఎమ్మెల్యే మురళీ నాయక్ మంత్రి కావడం ఖాయం.
-తరలివచ్చిన అభిమానులు, ప్రజాప్రతినిధులు,
-కోలాహలంగా మారిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.......శంతన్ రామరాజు,
-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,
-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 10 (తరంగాలు)**
మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్య ఉమా మురళీ నాయక్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ లు, శాలువాలతో పాటు బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం నుండే బారులుతీరిన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోలాహలంగా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నాయకులు అయిన శంతన్ రామరాజు సతీమణి మేనకతో కలిసి ఈవేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్, ఉమ దంపతులకు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఉమా మురళీ నాయక్ మున్సిపల్ చైర్పర్సన్ గా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని కొనియాడారు. ఒక ప్రజాప్రతినిధిగా తన హయాంలో పారదర్శక పాలనను అందించడమే కాకుండా మానుకోట అభివృద్ధిలో ముఖ్యభూమిక పోషించిందన్నారు. ఎందరో అభిమానులను, ఆత్మీయులను సంపాదించుకుందని గుర్తుచేశారు. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేసిన మానుకోట ఉక్కుమహిళ ఉమా మురళీ నాయక్ అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులతో మానుకోట ప్రజలకు సేవాలందించాలని ఆకాంక్షించారు. మానుకోట ప్రజల అభిమానం, అధిష్టానం ఆశీర్వాదంతో ఎమ్మెల్యే మురళీ నాయక్ రానున్న రోజుల్లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం తధ్యమని ఆకాంక్షించారు. వచ్చే నాలుగేళ్లు మానుకోటకు స్వర్ణయుగమని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, సిరిపురం వీరన్న, సోమారపు వీరస్వామి, నారాయణ్ సింగ్, గోనె శ్యామ్, మహ్మద్ అసిఫ్, నల్ల ఆవేత్ కుమార్, కొండి సాయికిరణ్ నేతతో పాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం అవగాహన కార్యక్రమం






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10, ( తరంగాలు)**
మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐపీఎస్ ఆదేశానుసారంగా మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై కళాశాల మహిళా సాధికారిక విభాగం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 తరపునఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద, మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు.

-కళాశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు.

-మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.

-మొబైల్ ఫోన్లో నూతన పరిచయాల వలన చాలామంది మోసపోతున్నారని, తెలియని వ్యక్తుల నుండి వీడియో కాల్స్ ద్వారా ఇరకాటంలో పడుతున్నారని, చదువుకునే విద్యార్థినిలు ఇంస్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేస్తూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని హెచ్చరించారు.

-మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు.

-ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా(టీ -SAFE ) ట్రావెల్ షేఫ్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు.

-సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.

-తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.

-తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.

-విద్యార్థినిలపై ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేసిన అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు.

-ప్రయాణాలలో ఎలాంటి మద్యం కానీ మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపిన అల్లర్లకు పాల్పడిన లేదా మహిళలను లేదా బాలికలను గాని మద్యం మత్తులో ఇబ్బందులకు గురిచేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని సూచించారు.

-అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

-యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.

-భరోసా విధులు, మరియు పనితీరు ఫోక్సో చట్టాల గురించి మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జ్యోత్స్న మేడం వివరించారు.

షీ టీం సిబ్బంది అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్,మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యమని ,చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వకూడదని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, ప్రతి విద్యార్థిని విద్యార్థులు ధైర్యంగా ఉండాలని బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్,అధ్యాపకులు డాక్టర్ వి సాంబశివరావు, బి శ్రీనివాస్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, డాక్టర్ పి యుగేందర్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ పి , ప్రభావతి దేవి, వి నాగరాజు, ఓ ఉదయ్ కుమార్, యన్ నరేష్, సంతోష్ మరియు 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన ఉద్యాన కాలశాలను మల్యాల గ్రామంలోనే నిర్మానించాలి



-మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 10, (తరంగాలు)**
మహబూబాబాద్ మండలం మాల్యాల గ్రామంలో గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో మాల్యాల గ్రామం పేరు మీద మంజురు అయిన ఉద్యాన కళాశాల నిర్మాణాలు మల్యాల లోనే నిర్మాణం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఆధ్వర్యంలో మల్యాల చెందిన రైతులు మరియు బిఆర్ ఎస్ పార్టీ నాయకులతో వినతి పత్రాలు అందజేశారు. మహబూబాబాద్ మండలంలోని మల్యాల గ్రామ ప్రజలు అవేదన మేము అనగా మల్యాల మండలానికి చేందిన ప్రజము మేము తమరికి తెలియుచున్నది ఏమనగా మా మల్యాల గ్రామం పేరు మీద కళాశాల మంజూరి గత ప్రభుత్వ కాలంలో అయింది మరియు కళాశాల నిర్మాణం కొరకు మల్యాల గ్రామంలో ఉన్న జే వి ఆర్ హెచ్ ఆర్ ఎస్ కొండ లక్ష్మణ్ బాపూజీ విశ్వవిద్యాలయం కేంద్ర మరియు కృషి విజ్ఞాన కేంద్ర వారికి చెందిన ప్రభుత్వ భూమి 154 ఎకరాల కలదు మా గ్రామంలో నేలలు ఎర్ర నేల మరియు నల్ల పత్తి నెలలు ఈ ప్రాంతంలో ఎక్కువగా భాగం సుగంధ ద్రవ్యాలు పసుపు ఎర్ర మిరపకాయ మొదలైన వాటిని పండిస్తున్నదున ఉద్యాన రైతులకు నాణ్యమైన ఆదాయాన్ని అందించడం వల్ల ఉద్యానవన రంగానికి అపరమైన అవకాశం ఉంది మహబూబాబాద్ ఉద్యానవన కాలశాల స్థాపన రైతులను బలోపేతం చేస్తుంది మరియు ఉద్దేశించిన విద్యార్థులు వారి ఉన్నంత చదువులు మరియు పరిశోధనలను కొనసాగించడానికి సహాయపడుతుంది కావున దయ యులైన తమరికి మా యందు దయవుంచి మా మల్యాల గ్రామం పేరు మీద వచ్చిన ఉద్యాన వన కళాశాలలో మల్యాల గ్రామంలోనే నిర్మానించాలని కోరుకుంటున్నాం మల్యాలకి చెందిన రైతులు మరియు గ్రామ ప్రజలు మల్యాల గ్రామానికి ఉద్యానవన కళాశాల నిర్మించేంతవరకు అండగా వుంటాను మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు బిఆర్ ఎస్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఉమా-మురళి నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు

**కేసముద్రం, ఫిబ్రవరి 10,( తరంగాలు)**
మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ భూక్య ఉమా-మురళి నాయక్,జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ ,ఎండి రియాజ్, కొండేటి కళాధర్, జహీర్,భరత్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.



# మానసిక వికలాంగుల సమక్షంలో తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

-భూక్యా సురేష్ నాయక్

-క్వింటా బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణీ



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 10(తరంగాలు) ఖమ్మం :**
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ ఆధ్వర్యంలో,మోఫి మానసిక వికలాంగుల సమక్షం లో మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు.దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు.వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ క్వింటా బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులు తుంబురు దయాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే భూక్యా.సురేష్ నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునవు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయుకురాళ్ళు రాయల.కృష్ణ వేణి,సమీరా,సుకన్య,ఎదులాపురం మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా బజార్,భవాని నగర్, వాసుల దుర్వాసన అవస్థలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 10 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణంలోని ఈద్గా బజార్, భవాని నగర్ తండాకు చెందిన ఇండ్లవాసులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈద్గా బజార్, భవాని నగర్ తండా కు ఆనుకుని ఉన్న పట్టా భూమి సర్వే నంబర్ 669 ముస్లింలకు చెందిన స్థలం. ఈ స్థలం నిజాం చెరువు పక్కనే ఉండటంతో ఈ స్థలంలో కొంతకాలంగా మహబూబాబాద్ కు చెందిన కొందరు చనిపోయిన వారిని అక్కడ దహనం చేస్తున్నారు. దహనం చేసే సమయంలో వస్తున్న దుర్వాసన, పొగ వల్ల మా కుటుంబాలు ఇబ్బందులు పడుతూ, అనారోగ్యానికి గురవుతున్నారని, ఇట్టి దహన కార్యాక్రమాలను నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరడం జరిగింది.కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అందుబాటు లేకుంటే,మునిసిపల్ మేనేజర్ వినతిపత్రం అంద చేయడం జరిగింది.ఈ మధ్యకాలంలో కొత్తగా స్మశానవాటికలు నిర్మాణం జరిగాయి. ఇప్పుడుమహబూబాబాద్ లో దాదాపు 5,6 "స్మశానవాటికలు" ఉన్నప్పటికీ, కొందరు ఇక్కడే శవదహనాలు చేస్తూ,మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నార వారు తెలిపారు.ఈ భూమి పక్కన పట్టా భూముల్లో కొందరు పేద, మధ్యతరగతి వారు ఇళ్ల జాగాలు, కొని ఉన్నారు.ఈ స్మశానం వలన వాళ్ళు ఇల్లు కట్టుకోలేక నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తమరు జోక్యం చేసుకొని అక్కడ శవదహనాలు జరగకుండా చర్యలు తీసుకొని, దానివల్ల ఇబ్బంది పడుతున్న మమ్మల్ని అనారోగ్యాలనుండి రక్షించాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేసాము.ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, నజీర్,గులాం మక్బూల్ , ఫిరోజ్ ఖాన్, అజీమ్, అజీజ్, బాబూలాల్, ఆమెనా, హుసేన్ బీ రఫియా,రహిమ, సఫియా, ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.

# గట్కాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**(తరంగాలు)వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారుబి ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో శాంతి సౌభాగ్యాలతో విరిసిల్లాలని వనపర్తి ప్రజలంతా ఎల్లప్పుడు సుఖశాంతులతో ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మాజి జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు మాజీ తదితరులు పాల్గొన్నారు

# భద్రకాళి చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**-బండ్ అభివృద్ధి పనులు నిర్ణీత వ్యవధిలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.**

**-జూమ్ మీటింగ్ ద్వారా మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయిని.**



హన్మకొండ ప్రతినిధి/తరంగాలు
హనుమకొండ జిల్లాలో ఉన్న శ్రీ భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు.వచ్చే వర్షాకాలం నాటికి చెరువు పుటికతీత పనులను పూర్తి చేయాలని,బండ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులో ఉంచాలని కోరారు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు.ఈ జూమ్ మీటింగ్లో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,నీటిపారుదల శాఖా చీఫ్ ఇంజనీర్ మురళిదర్,రెండు జిల్లాల కలెక్టర్ లు పి.ప్రావీణ్య,డా.సత్య శారద,నీటిపారుదల శాఖా అధికారులు పాల్గొన్నారు.భద్రకాళి బండ్ పనులను,చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని వచ్చే వర్షాకాలం నాటికి నీరు నిల్వ ఉండేలా చూడాలని ఎమ్మెల్యే మంత్రిని కోరగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలత వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఇతర నీటిపారుదల అంశాలపై చర్చించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

**హాస్టల్ నిద్ర చేసిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**





హన్మకొండ ప్రతినిధి/తరంగాలు
ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో హాస్టల్ నిద్ర లో భాగంగా రాత్రి బస చేశారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల కళాశాలలోని వంటగది టాయిలెట్స్ తరగతి గదులు,విద్యార్థుల వసతి గదులు పరిశీలించారు.విద్యార్థులకు వండిన భోజనాన్ని హాస్టల్లో విద్యార్థులతో అదనపు కలెక్టర్ భోజనం చేశారు.మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అనే వివరాలను విద్యార్థులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి వసతి గృహంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి హాస్టల్ నిద్ర చేశారు.ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ అజయ్ కుమార్,నాయబ్ తహసిల్దార్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భీమారం మండల బిఆర్ఎస్ నాయకుల పై కేసు నమోదు.




తరంగాలు,మంచిర్యాల జిల్లా, భీమారం మండల
మంచిర్యాల జిల్లా,భీమారం మండల కేంద్రంలో పలువురు బిఆర్ఎస్ నాయకుల పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై కే. శ్వేత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదివారం రోజున స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి పై మరియు ఆయన వ్యక్తిగత సహాయకుడు రమణ రావు పై ఉద్దేశపూర్వకంగా కించపరిచే విధంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భీమారం ఫ్లాష్ న్యూస్, తెలంగాణ యువరాజ్యం, అనే వాట్సప్ గ్రూపులలో మరియు సోషల్ మీడియాలో మినీ స్టేడియం, కోతుల బెడద, ఎస్టిపిలో యువతకు ఉద్యోగావకాశాలు ఇచ్చినట్లు అబద్ధాలు చెప్పుకొని పాలాభిషేకలు చేసుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని అవమాన పరిచే విధంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మరియు ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా సోషలు మీడియా లో వీడియో వాయిస్ ను వైరల్ చేశారని శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియా లో పోస్టులు పెట్టడం జరిగిందని అలాంటి వ్యక్తులైన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, మరియు కార్యకర్తలు దాసరి మదనయ్య, దాసరి మణిదీపక్, కామ్రే బబ్లు , వడ్లకొండ పవన్, డోంగీ రాజలింగు, దుర్గం రమేష్ , గుడిమల్ల నరహరి, ఆకుదరి రాజం, నాయకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతం సృజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి మహోత్సవ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే





మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 10 (తరంగాలు)
మహబూబాద్ జిల్లా కేంద్రంలోని అనంతాద్రి గుట్ట సేవాగడ్ వేదికగా ఫిబ్రవరి 15 వ తేదీ న సత్ గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను ఈ నెల15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తలపెట్టిన సత్ గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన సేవలల్ మహారాజ్ జయంతికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సేవలాల్ మహారాజ్ ర్యాలీ, సభకు సంబంధించిన పోస్టర్ ను విష్కరించిన ఎమ్మెల్యే డా "మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని మా గిరిజన సోదరులు ఎంతో ఇష్టంగా కొలుస్తారు కావున సేవలాల్ మహారాజ్ 286 జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది మా ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాల నిర్వహించడం మా గిరిజనులకు ఎంతో సంతోషంగా ఉంది.ఇలాంటి సేవాలాల్ జయంతి ఉత్సవాలు కాకుండా మరెన్నో కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేపడుతుందని గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఈ యొక్క వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఈ సభకు భారీగా గిరిజన సోదరులు సోదరీమణులు తరలిరావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట.. జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాల్ సేవాలాల్ సేన వెంకన్న నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భీమా నాయక్, భాస్కర్ నాయక్, బోడ రమేష్ నాయక్, నందులాల్ నాయక్, రవి నాయక్, హరిలాల్, మాజీ వార్డు కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, గణేష్, బిచ్చు నాయక్ గిరిజన నాయకులు సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హన్మకొండ ప్రతినిధి/తరంగాలు
కేజీబీవీ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల మైదానం,వంటగది,స్టోర్ రూమ్ ,మెడికల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు.వాటి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వివిధ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు.పాఠశాలలో ఉన్న సదుపాయాలు ,సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులతో సిలబస్ పూర్తయిందా,ఎలా చదువుతున్నారని కలెక్టర్ అడిగారు.కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని,ఫలితాల్లో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షించారు.మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో రూ. 7.50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని,తుది దశకు చేరుకున్న పనులను పరిశీలించినట్లు చెప్పారు.ఎంపీ ల్యాడ్స్ నుండి మంజూరైన నిధులతో విద్యుత్తు,హైమాస్ట్ లైట్లు, తదితర వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నుండి రూ. 25 లక్షలతో అప్రోచ్ రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు.కేజీబీవీ లోని ల్యాబ్స్, లైబ్రరీ,స్పోర్ట్స్,ఇతర మౌలిక వసతులను పరిశీలించినట్లు చెప్పార .అదనంగా కావలసిన అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో చేపట్టనున్నట్లు తెలిపారు .మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు.విద్యార్థినిలకు అందిస్తున్న భోజనం బాగుందని పేర్కొన్నారు. పాఠశాలలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లయితే నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు,ఇతర అభివృద్ధి పనులను చేయించనున్నట్లు పేర్కొన్నారు. రెగ్యులర్ గా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వచ్చిన హెల్త్ కార్డులను పరిశీలించి వైద్య పరీక్షలను నిర్వహించడం తోపాటు మందులను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,పాఠశాల విద్యా కమిటీ ఛైర్పర్సన్ పవిత్ర,తహసీల్దార్ సదానందం,ఎంపీడీవో అనిల్ కుమార్,ఎంఈఓ రాందన్,కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి,కోఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నాణ్యతతో నిర్మించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హన్మకొండ ప్రతినిధి/తరంగాలు
ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మాణం పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు,సెట్ బ్యాక్ ఎంత పెట్టారు,మెటీరియల్ ఏమి వాడుతున్నారు, క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు,ఏ బ్రిక్స్ వాడుతున్నారు,తదితర వివరాలను హౌసింగ్ అధికారి రాజేందర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగపడే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సదానందం,ఎంపీడీవో అనిల్ కుమార్,ఎంఈఓ రాంధన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.అదేవిధంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్,దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని అధికారులతో కలిసి సోమవారం కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్స్,దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడానికి గల కారణాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇక్కడి నుంచి హనుమకొండకు హాస్టల్స్ ను మార్చిన విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.వీటి విషయమై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులు అందించే నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.హాస్టల్స్ ను తిరిగి తీసుకువచ్చే విషయమై పరిశీలన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి,ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ బాలరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజినెస్

# రూపాయి మరింత పతనం..



డాలరుతో పోల్చుకుంటే రూపాయి జీవన కాల కనిష్టానికి పడిపోవడం, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలతలు, స్టీల్, అల్యూమినియంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం టారిఫ్ విధించడంతో దేశీయ సూచీలు సోమవారం నష్టాలతో మొదలయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 45 పైసలు క్షీణించి 87.88కి పడిపోయింది. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (77, 860)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా కోల్పోయి 77, 396కు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 415 పాయింట్ల నష్టంతో 77, 444 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 134 పాయింట్ల నష్టంతో 23, 425 వద్ద కొనసాగుతోంది. మిగిలిన ఆసియా మార్కెట్లు కూడా నేడు మిశ్రమంగానే కదలాడుతున్నాయి. సెన్సెక్స్‌లో బ్రిటానియా, కమిన్స్, ఎన్‌సీసీ, పేజ్ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఆల్కెమ్ ల్యాబ్, వేదాంత, సెయిల్, ఆయిల్ ఇండియా షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 676 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 266 పాయింట్ల నష్టంతో ఉంది.

# ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్న పసిడి ధరలు..

దేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరకు రెక్కలు వచ్చాయి. ఇప్పటికే గరిష్టాల వద్దకు చేరిన బంగారం ధరలు సోమవారం ట్రేడింగ్‌లో మరింత పైకి ఎగబాకాయి. పది గ్రాముల బంగారం ధర 87 వేలను దాటేసి రికార్డు సృష్టించింది. పది గ్రాముల బంగారం ధర 87 వేల రూపాయలను దాటడం ఇదే ప్రథమం. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.350 పెరిగి రూ.79, 800కు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.390 పెరిగి 87, 060కు చేరింది నిజానికి ఈ నెల ఒకటో తేదీ నుంచి బంగారం ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. పది గ్రాముల బంగారం ధర రూ.80 వేలు దాటిన తర్వాత చాలా తక్కువ కాలంలోనే రూ.87 వేలకు కూడా చేరుకుంది. భవిష్యత్తులో పది గ్రాముల బంగారం ధర లక్ష రూపాయలకు కూడా చేరవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 10న) దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి తెలుసుకుందాం..

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**



హైదరాబాద్‌లో రూ. 87, 060, రూ. 79, 800
విజయవాడలో రూ. 87, 060, రూ. 79, 800
ఢిల్లీలో రూ. 87, 210, రూ. 79, 950
ముంబైలో రూ. 87, 060, రూ. 79, 800
వడోదరలో రూ. 87, 110, రూ. 79, 850
కోల్‌కతాలో రూ. 87, 060, రూ. 79, 800
చెన్నైలో రూ. 87, 060, రూ. 79, 800
బెంగళూరులో రూ. 87, 060, రూ. 79, 800
కేరళలో రూ. 87, 060, రూ. 79, 800
పుణెలో రూ. 87, 060, రూ. 79, 800

# ప్రపంచంలో బెస్ట్ ఎయిర్‌లైన్స్ ఇదే!

సాధారణంగా ఎక్కువ దూరాలు విమానంలో ప్రయాణం చేయాలంటే చాలా మంది ఇబ్బంది పడతారు. అన్ని గంటలు ఒకే చోట కదలకుండా కూర్చోవడం కష్టం అనేది అనుభవజ్ఞులు చెప్పే మాట. దీనికి తోడు సేవా లోపాలు కూడా విమాన ప్రయాణికుల సహనానికి పరీక్ష పెడుతుంటాయి. ఫలితంగా నిత్యం నెట్టింట విమాన ప్రయాణికులు తమ అసంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. అయితే, ప్రయాణికుల సౌకర్యానికే పెద్ద పీట వేసిన ఓ ఎయిర్‌లైన్స్ ప్రస్తుతం ప్రపంచంలో నెం.1గా నిలిచిందిసాధారణంగా



సౌకర్యవంతమైన విమాన ప్రయాణమంటే అనేక మందికి ఖతర్ ఎయిర్ వేస్ గుర్తొస్తుంది. అయితే, ఈసారి ఖతర్ ఎయిర్‌వేస్‌ను తలదన్ని కొరియన్ ఎయిర్ అనే ఎయిర్‌లైన్స్ నెం.1గా నిలిచింది. లాభాల కంటే ప్రయాణికుల సౌకర్యానికి తొలి ప్రాధాన్యం ఇచ్చిన కోరియన్ ఎయిర్‌ను ఈసారి తాము నెం.1గా ఎంపిక చేసినట్టు ఎయిర్‌లైన్ రేటింగ్స్.కామ్ సంస్థ అధికారి తెలిపారు.

# నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు

**-గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది**
**-టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ**

ఇటీవల కాలంలో ఫామ్ లేమితో టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. వాటికి కటక్ వేదికగా ఇంగ్లాండ్ తో జరిగిన రెండో వన్డేలో విధ్వంసకర సెంచరీ(119) చేసి సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో మ్యాచ్ అనంతరం తనపై వచ్చిన విమర్శలు, ఫామ్?పై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఇంగ్లాండ్?పై నేను బాదిన సెంచరీ వల్ల ఏమీ మారదు. నా వర్క్?లో ఇదొక రోజు అంతే. నేను చాలా కాలంగా క్రికెట్ ఆడుతున్నాను. ఎలా ఆడాలో నాకు స్పష్టత ఉంది. ఒకటి లేదా రెండు ఇన్నింగ్స్ నా మనసును మార్చవు. మైదానంలో నేను అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడం ముఖ్యం. నేను మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. కొన్నిసార్లు అది సాధ్యమవుతుంది. మరికొన్ని సార్లు సాధ్యం కాదు. గ్రౌండ్ ఏమి చేయాలో నాకు స్పష్టత ఉంది. ఇంకేమీ పట్టించుకోను. అయితే ప్రతిసారి ఎక్కువ పరుగులు సాధించడం అంత ఈజీ



కాదు' అని మ్యాచ్ అనంతరం రోహిత్ మాట్లాడాడు. రోహిత్ శర్మ తాజా శతకంలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. వన్డే క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-10లోకి దూసుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ (10,889 పరుగులు, 318 ఇన్నింగ్స్ లు)ను అధిగమించి హిట్ మ్యాన్ పదో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ 10,964 పరుగులు (264 ఇన్నింగ్స్ లు)చేశాడు. భారత జట్టు తరఫున ఓపెనర్?గా దిగి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్ రెండో ప్లేస్?లో నిలిచాడు. సచిన్ (15,335 పరుగులు)ను దాటేసి రోహిత్(15,404 రన్స్) సెకండ్ పొజిషన్ కు చేరుకున్నాడు. ఈ లిస్ట్?లో టాప్ లో వీరేంద్ర సెహ్వాగ్ (15,758) ఉన్నాడు. టీమ్ ఇండియా తరఫున 50 వన్డేలకు కెప్టెన్?గా వ్యవహరించాడు రోహిత్. ఇందులో కటక్?లో ఇంగ్లాండ్?పై టీమ్?ఇండియాను విజయ తీరాలను చేర్చడం వల్ల 36 విజయాలు రోహిత్ ఖాతాలో పడ్డాయి. దీంతో వన్డేల్లో కెప్టెన్?గా విజయాల్లో విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్(36)తో సమానంగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్, క్లైవ్ లాయిడ్ 39 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నారు. ఇంగ్లాండ్?తో జరిగిన మ్యాచ్?లో రోహిత్ శర్మ 7 సిక్సర్లు కొట్టాడు. దీంతో వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు (338) బాదిన రెండో బ్యాటర్?గా రికార్డుకెక్కాడు. ఈ క్రమంలో క్రిస్ గేల్(331)ను దాటేశాడు. పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

# రిషభ్ పంత్ బెంచ్‌కే పరిమితం..

**డగౌట్ లో ఎమోషనల్ అయిన పంత్**

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ప్రస్తుతం టీమిండియా వన్డే సిరీస్ ఆడుతోన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో మూడు వన్డేల సిరీస్ బరిలో దిగింది. అయితే ఈ సిరీస్ లోని తొలి రెండు వన్డేలకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను తీసుకుంది మేనేజ్‌మెంట్. రిషభ్ పంత్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. దీంతో పంత్.. మ్యాచ్ జరగే సమయంలో డగౌట్ లో ఎమోషనల్ అవుతూ కనిపించాడు!. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేఎల్ రాహుల్ కు వన్డే స్పెషలిస్ట్‌గా ప్రత్యేక పేరు ఉంది. వికెట్ల వెనక చురుగ్గా క్యాచులు పట్టుకోవడం, రనౌట్లు, స్టంపింగ్స్ చేయడం.. ఇన్నింగ్స్‌ను నిలబెట్టే బ్యాటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అయితే ఇప్పుడు




స్థానాలు మారుస్తూ అతడిపై ప్రయోగాలు చేస్తున్నారు. తాజాగా ఇంగ్లాండ్ తో జరుగుతోన్న వన్డే సిరీస్ కోసం పంత్ ను పక్కనపెట్టి అతడిని ఎంపిక చేశారు. కానీ అతడు తొలి రెండు మ్యాచుల్లోనూ విఫలమయ్యాడు. నాగ్‌పూర్ మ్యాచ్ లో కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. కటక్‌లో జరిగిన రెండో వన్డేలో 14 బంతులు ఎదుర్కొన్న అతడు.. 10 పరుగులే చేశాడు. మొత్తంగా 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే రెండో వన్డే మ్యాచ్ జరిగేటప్పుడు డగౌట్ లో కూర్చొన్న పంత్ కాస్త డల్ గా నిరుత్సాహంగా కనిపించాడు. కాస్త ఎమోషనల్ గానూ అనిపించాడు. మాజీ క్రికెటర్, కామెంటేటర్ రవిశాస్త్రి కూడా గురించి పంత్ గురించి స్పందిస్తూ జట్టు కూర్పు గురించి తాను ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఏదేమైనా వన్డేల్లో మంచి డీసెంట్ రికార్డు ఉన్న పంత్.. ఈ సిరీస్ కు ఎంపికకాకపోవడంపై అలా నిరాశగా కూర్చున్నాడని నెటిజన్లు అనుకుంటున్నారు. మరోవైపు కేఎల్ రాహుల్ విఫలమవ్వడంతో అతడిని ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

## స్పోర్ట్స్

# శార్దూల్ ఠాకూర్ అద్భుతమైన బౌలింగ్

**6 వికెట్లు పడగొట్టిన శార్దూల్**



ముంబై స్టార్ ఆటగాడు శార్దూల్ ఠాకూర్ దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్లో హర్యానాతో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో శార్దూల్ 6 వికెట్లు పడగొట్టాడు. శార్దూల్ ఆరు వికెట్లు పడగొట్టి హర్యానా తొలి ఇన్నింగ్స్‌ను 301 పరుగుల వద్ద ముగించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ముంబై 315 పరుగులు చేయగా, ఇప్పుడు 14 పరుగుల ఆధిక్యంలో ఉంది. శార్దూల్ నిలకడగా అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం వల్ల, భారత సెలెక్టర్లు అతన్ని ఎక్కువ కాలం విస్మరించడం అంత సులభం కాదు. టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తున్న భారత జట్టు తరపున శార్దూల్ తన ఎంపికను నిరంతరం బలపరుస్తున్నాడు. హర్యానా తరపున ఓపెనర్ అంకిత్ కుమార్ ఒక ఎండ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కానీ, మరో ఎండ్ నుంచి పడిపోతున్న వికెట్ల కారణంగా ముంబైపై పెద్దగా ఒత్తిడి లేదు. అంకిత్ 136 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, జట్టులోని మరే ఇతర బ్యాట్స్‌మన్ కూడా అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. 18.5 ఓవర్లు బౌలింగ్ చేసిన శార్దూల్ కేవలం 58 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. అతను తన స్పెల్‌లో మూడు మెయిడెన్ ఓవర్లు కూడా బౌలింగ్ చేశాడు. ప్రస్తుత రంజీ సీజన్‌లో శార్దూల్ బ్యాట్‌తో పాటు బంతితో కూడా అద్భుతంగా రాణించాడు. అతను ఇప్పటివరకు తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 44 సగటుతో 396 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శార్దూల్ మూడు అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే ముంబై జట్టు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు శార్దూల్ తన పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో శార్దూల్ ఇప్పటివరకు 32 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టెస్ట్ సిరీస్‌లో భారత్ శార్దూల్‌ను చాలా మిస్ అయింది. ఇప్పుడు అతని ప్రదర్శన ఎంతగా ఉందంటే అతన్ని విస్మరించడం అంత సులభం కాదు. జూన్‌లో భారత్ టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, శార్దూల్ తన ప్రదర్శనతో పర్యటనకు ఎంపికైన జట్టులో తన పేరు ఖచ్చితంగా ఉండేలా నిరంతరం చూసుకుంటున్నాడు.

MOVIES TIME

మంగళవారం 11 ,ఫిబ్రవరి 2025

తరంగాలు
Tharangalu Daily News Paper



## అమాయకపు చూపుతో ఆకట్టుకుంటున్న శ్రీలీల..



శ్రీలీల అతి చిన్న వయసులోనే స్టార్ స్టాండమ్ అందుకొని, స్టార్ హీరోల సరసన నటించే అవకాశం కొట్టేసింది. ముఖ్యంగా ఈ బ్యూటీ ధమాకా సినిమాతో మంచి పాపులారిటీ సొంతం చేసుకుందని చెప్పవచ్చు.ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు, డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఇక ఈ మూవీ తర్వాత శ్రీలీలకు సరైన బ్లాక్ బస్టర్ హిట్ రాలేదనే చెప్పవచ్చు.ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన వరస ఫొటోషూట్స్‌తో కుర్రకారు మతి పోగొడుతుంటుంది.తాజాగా ఈ చిన్నది అమాయకుపు చూపులతో కుర్రకారును ఆకట్టుకుంది. చాలా సింపుల్‌గా చూడటానికి ఎంతో అందంగా ఉంది ఈ ముద్దుగుమ్మ.వింటేజ్ లుక్‌లో చిన్న పిల్లలా, అమాయకపు చూపుతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ క్యూట్ పిక్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## నవంబర్ నుంచి దేవం-2 షూటింగ్ ప్రారంభం


ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.



## టైం వస్తేగానీ ఏదీ తెలియదు

### - కరీనాకపూర్

తాజాగా నటి కరీనా ఇన్‌స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జీవితంలో మనం అనుకునే సిద్ధాంతాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది" అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్‌అలీఖాన్‌పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. "ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతాయి. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా" ఆమె వ్యాఖ్యానించారు.



## చైతన్యను చూస్తుంటే గర్వంగా ఉంది



తండేల్ మూవీ హిట్ కావడంపై అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాగ చైతన్యను చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని ఆయన ఆ పోస్టులో రాసుకొచ్చారు. తండేల్ సినిమా విజయం సాధించడంపై చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో ఈ మేరకు ఆ పోస్టులో.. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశాను. తండేల్ సినిమా మాత్రమే కాదు, నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం అని నాగ చైతన్యను మెచ్చుకున్నారు. అక్కినేని అభిమానులు అంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారని తెలిపారు. ఫ్యాన్స్ ప్రేమకు, సపోర్టుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలానే సాయి పల్లవిపై కూడా ప్రశంసలు కురిపించారు. దేవిశ్రీ ప్రసాద్ నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, 'తండేల్' టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్థుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారని అంటున్నారు. సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లెవెల్‌కు తీసుకువెళ్లారని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటన అందర్నీ కత్తిపడేసిందని కితాబు ఇస్తున్నారు. చందు మొండేటి డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం నెక్స్ట్ లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**